

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
08 పేజీలు | శనివారం 11 నవంబర్ 2023 | www.navatelangana.com

కూలీలకు ఎన్నికల డిమాండ్
- ఏ పార్టీ అయిన పర్వాలేదు.. కూలీ ఇస్తే సరే
- సాగుపనులకు కొరత



2లో...

ఫిర్యాదులు, సలహాలు, సూచనలకు పరిశీలకులను సంప్రదించొచ్చు
- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



8లో...

బూచోడు వస్తుండు.. జాగ్రత్త

- కామారెడ్డి భూములపై కేసీఆర్ కన్ను
- రూ.50 లక్షల కేసులో ఇరికిచ్చింది నువ్వే
- సీబీఐ విచారణకు నేను సిద్ధం, నీవు సిద్ధమా?
- మేడిగడ్డ కుంగినట్టుగానే బీఆర్ఎస్ పార్టీ కుంగిపోతది
- ఇన్నేండ్లు కాళేశ్వరం 21,22వ ప్యాకేజీ పనులు ఎందుకు గుర్తుకురాలే?
- పోటీ చేసేందుకు బీసీ వ్యక్తి ఉన్న సీటే ఉందా..?
- పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-కామారెడ్డి

కేసీఆర్ మాటలు వింటే నేను చిన్నప్పుడు నాకు మా బామ్మ చెప్పిన కథలు గుర్తుకొస్తున్నాయి. చిన్నప్పుడు అన్నం తినకపోతే బూచోడు వచ్చి నిన్ను ఎత్తుక పోతాడని మా బామ్మ చెప్పినట్టు.. కామారెడ్డిలో సైతం కేసీఆర్ అలాంటి కథలు చెప్తున్నాడని' పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఎద్దేవ చేశారు. కామారెడ్డికి బూచోడు వస్తున్నాడని, కావున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కామారెడ్డిలో శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభలో ప్రసంగించారు.

గెలిపిస్తే కామారెడ్డిని బంగారు తునకా చేస్తా అని కేసీఆర్ అన్నాడని, కానీ బంగారం చేయడం కాదు కదా



బీసీ డిక్లరేషన్ సభకు హాజరైన కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు

పచ్చని పొలాలున్న భూములను లాక్కుంటాడని అన్నారు. తనను నోటుకు ఓటు కేసులో ఇరికిచ్చి జైలు పాలు చేసింది కేసీఆర్ అని అలాంటి వ్యక్తిని ఎవరు నమ్మవద్దన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలోని కోనాపూర్ తాను పుట్టిన ఊరు ఎన్నికల సమయంలోనే కేసీఆర్‌కు గుర్తుకు వచ్చిందని ఎద్దేవ చేశారు.

వార్త మెయిన్ పేజీలో...



అభివాదం చేస్తున్న రేవంత్‌రెడ్డి, సిద్దరామయ్య

అవినీతి సొమ్ముతో ఓట్లు కొంటున్న కేసీఆర్
- బీజేపీ చేసిన లక్షల కోట్ల అప్పుతో దేశం దివాళా
- అక్కడ అమలు చేసినట్టే ఇక్కడా పథకాలు అమలుచేస్తాం
- బీసీ డిక్లరేషన్ సభలో కర్నాటక సీఎం సిద్ధరామయ్య

వార్త మెయిన్ పేజీలో...

ఎవరి ధీమా వారిదే..
- బాల్కొండ పీఠం వరించేది ఎవరినో..?
- అభ్యర్థుల నామినేషన్లు, ప్రచారాలకు వెల్లువలా ప్రజలు
- ప్రజల నాడిని అర్థం చేసుకోలేక పోతున్న అభ్యర్థులు
- ఈశాన్యం సెంటిమెంట్‌గా ఏర్గట్ల మండలం నుండే అన్ని పార్టీల ప్రచారాలు షురూ



వేముల సునిల్‌రెడ్డి అన్నపూర్ణమ్మ

నవతెలంగాణ-ఏర్గట్ల

నామినేషన్‌ల ఘట్టం ముగియడంతో ఇక పోరు మిగిలింది. గెలుపుపై బాల్కొండ నియోజకవర్గంలో అభ్యర్థులు ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే అభ్యర్థుల నామినేషన్లు, ప్రచారాలకు ప్రజలు వెల్లువలా వస్తుండటంతో వారి నాడి అభ్యర్థులకు అంతుచిక్కడం లేదు.

బాల్కొండ నియోజకవర్గంలో ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ప్రధానంగా పోటీపడుతున్నాయి. మూడు పార్టీల అభ్యర్థులు తమ గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే అంచనాలకు అందని విధంగా మూడు పార్టీల అభ్యర్థులకు ప్రచారాలకు, నామినేషన్ల పర్వానికి ప్రజలు వెల్లువలా వస్తున్నారు. దీంతో అభ్యర్థులకు ప్రజల మిగతా 2లో...

చివరికి బరిలో నిలిచేదెవరో..?
- ముగిసిన నామినేషన్‌ల ఘట్టం
- ఆఖరిరోజు జోరుగా నామినేషన్లు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఎన్నికల మజిలీలో ఒక ఘట్టం ముగిసింది. శుక్రవారంతో నామినేషన్‌ల స్వీకరణ గడువు ముగిసింది. అయితే చివరి రోజు నామినేషన్‌ల జాతర కొనసాగింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9 నియోజకవర్గాలకు గాను ఏకంగా 165 నామినేషన్‌లు దాఖలు అయ్యాయి. అయితే 13వ తేదీ వరకు స్క్రూట్రీ ఉండగా.. 15 వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు విధించడంతో చివరికి బరిలో నిలిచేది ఎంతమందో ఆ రోజు తేలనుంది. కాగా ఆయా ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓట్లు చీలకుండా.. పలువురి నామినేషన్‌లు ఉపసంహరించుకునేలా ఎత్తుగడలు రూపొందించే పనిలో పడ్డట్టు సమాచారం. నయాబో బయానో ఇచ్చి నామినేషన్‌లు



కామారెడ్డిలో నామినేషన్ దాఖలు చేస్తున్న రేవంత్‌రెడ్డి

2లో...

ఎవరి ధీమా వారిదే..

-మొదటిపేజీ తరువాయి

నాడీని అర్థం చేసుకోవడం కష్టంగా మారింది.

ఈశాన్యం సెంటిమెంట్‌తో ఏర్గట్ల నుంచి ప్రచారం..

ఈశాన్యం దిక్కును సెంటిమెంట్‌గా చేసుకుని నియోజకవర్గంలోని ఏర్గట్ల మండలం నుండి మూడు పార్టీలు ఇప్పటికే ప్రచారాన్ని మొదలు పెట్టాయి. తమ తమ పార్టీలలో ప్రజలను చేర్చుకోవడంలో, ప్రచారాలతో, ఎత్తుకు పై ఎత్తులతో బిజీగా ఉన్నాయి. అధికార పార్టీకి చెందిన అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి, ప్రభుత్వం ద్వారా తాను చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలే తనను హ్యాట్రిక్ గెలుపు దిశగా నిలబడేలా చేస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో పాటు అధికారంలో లేకున్నా తాను చేస్తున్న సేవా కార్యక్రమాలు కలిసి వస్తాయని భావిస్తున్నారు. మరోవైపు బీజేపీ పార్టీకి చెందిన అభ్యర్థి అన్నపూర్ణమ్మ వారి పార్టీ అమలు చేయబోయే అందరికి ఉచిత విద్య, వైద్యం పేరిట ఉద్యోగుల, నిరుద్యోగుల, మహిళల ఓట్లతో తన గెలుపుపై ధీమాగా ఉన్నారు. ఇలా ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈనెల30వ తేదీనా పోలింగ్ ముగిసి, డిసెంబర్ 3వ తేదీనా ఫలితాలు వెల్లడించే వరకూ ఉత్కంఠ నెలకొంది.

పుల్లారెడ్డికి ఆశయాలను సాధిస్తాం

నవతెలంగాణ-ఆర్మూర్

గోదావరి లోయ సాయుధ రైతాంగ ప్రతిఘటన పోరాట నిర్మాత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి వర్ధంతిసభ పట్టణంలో సిపిఐ ఎంఎల్ రామచంద్రన్ పార్టీ డివిజన్ కార్యదర్శి బొట్ల రాజు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన .ఆశయాలను సాధిస్తామని ప్రతిన బూనారు.

కూలీలకు ఎన్నికల డిమాండ్

- ఏ పార్టీ అయిన పర్వాలేదు.. కూలీ ఇస్తే సరే
- సాగుపనులకు కొరత

నవతెలంగాణ-నసురుల్లాబాద్



తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎన్నికలకు పేద ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయి. నామినేషన్లకు ముందే ఎన్నికల ప్రచారం ఊపందు కుంది. ప్రధాన రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకట్టుకునేం దుకు పోటాపోటీగా ప్రచారాలు చేస్తున్నాయి. ప్రచారాలకు తక్కువ మందితో వెళితే చూసే వారిలో బలహీనమవుతామనే ఉద్దేశంతో ఖర్చుకు వెనకాడ కుండా డబ్బులిచ్చి మరీ జనాలను తరలిస్తున్నారు.

ఎన్నికల నామినేషన్ నేటితో ముగియడంతో వివిధ పార్టీల నాయకులు జన సమీకరణలో నిమగ్నమై య్యారు. బాన్సువాడ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో నేడు బాన్సువాడ పట్టణం లో వివిధ గ్రామాల నుంచి వచ్చిన వాహనాలు కూలీలతో బాన్సువాడ కిక్కిరిసిపోయింది. ఎటు చూసినా జనాలు, దారినిండ వాహనాలతో బాన్సువాడ నేడు రద్దీగా మారింది.

ప్రచారంలో కూలీలు, నిరుద్యోగులు, విద్యార్థులు పాల్గొంటుండగా ఇతర రాష్ట్రాల కూలీలు వచ్చి ఉపాధి పొందుతున్నారు. ఏ పార్టీకి సంబంధం లేకుండా ఎవరు పిలిస్తే వారి ప్రచారంలో పాల్గొంటున్నారు. డబ్బుతో పాటు టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తున్నారు. ఇలా ఎన్నికల పుణ్యమా అని ఉపాధి కూలీలకు నిరుద్యోగులకు, చేతినిండా పని దొరికినట్లైంది. కార్మికులు కూడా తమ వారితో కలిసి ప్రచారంలో పాల్గొంటూ డబ్బు సంపాదించుకుం టున్నారు. కూలీకి వెళ్తే వచ్చే డబ్బు కంటే ప్రచారానికి వెళ్తే డబ్బు ఎక్కువగా వస్తుందని చెబుతున్నారు. ప్రచారంలో పాల్గొనే వారికి రోజుకు రూ.600 నుంచి రూ.1000 వరకు చెల్లిస్తారు. ఇక ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనంతోపాటు క్వార్టర్ మందు ఇస్తున్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ ఇలా ప్రధాన పార్టీలు బలనిరూపణ కోసం వినియోగించుకుంటున్నారు. రోజు ఖర్చు రూ.200 పోయినా దాదాపు రూ.800 వరకు మిగులుతుందని ప్రచారం వెళ్లేవారు చెబుతున్నారు. మరి కొందరు రావడం, పోవడం ఎందుకనుకుని రూములు బాడుగకు తీసుకుని ప్రచారం ముగిసే వరకు అక్కడే ఉండేలా ప్లాన్ చేసుకున్నారు. ప్రచారంలో పాల్గొనే చాలా మంది ఉదయం ఒక పార్టీ తరపున, సాయంత్రం ఇంకో పార్టీ తరపున ప్రచారం చేస్తూ ఉపాధి పొందుతున్నారు.

ఈ క్రమంలో వ్యవసాయ పనులకు కూలీల కొరత నెలకొంది. ప్రస్తుతం పంటలు కోసి ధాన్యం ఆరబెడుతూ విక్రయిస్తుండగా.. కూలీలు దొరకకపోవడంతో కుటుంబీకులే శ్రమిస్తున్నారు.

చివరికి బరిలో నిలిచేదెవరో..?

- ముగిసిన నామినేషన్‌ల ఘట్టం
- చివరి రోజు నిజామాబాద్ జిల్లాలో 95, కామారెడ్డిలో 70 నామినేషన్‌లు దాఖలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ జిల్లా పరిధిలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి చివరి రోజైన శుక్రవారం నాడు 95 నామినేషన్లు దాఖలయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు.

ఆర్మూర్ సెగ్మెంట్ నుండి సుంకే శ్రీనివాస్ (స్వతంత్ర), సుద్దపల్లి సుధాకర్ (స్వతంత్ర), బొంత సాయన్న (ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ), ఆర్.రవి (బలిరాజ పార్టీ), బి.భూమన్న (స్వతంత్ర), ప్రేమ్ కుమార్ (ధర్మ సమాజ్ పార్టీ), పైడి రాకేష్ రెడ్డి (బీజేపీ), జి.రాజేందర్ (కాంగ్రెస్), జి.రాజేందర్ (స్వతంత్ర) , చెంచుల అశోక్ (స్వతంత్ర), షేక్ మాజిద్ (మజ్లీస్ బచావో తెహ్రీక్), ఏ.జీవన్ రెడ్డి (బీఆర్ఎస్), జి.రాజన్న (బహుజన సమాజ్ పార్టీ), బూస రాకేష్ (ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్), పి.వినయ్ కుమార్ రెడ్డి (కాంగ్రెస్), పి.రామకృష్ణ రెడ్డి (భారతీయ చైతన్య యువజన పార్టీ), చెన్న శ్రీమాన్ (స్వతంత్ర), కె.ప్రశాంత్ (స్వతంత్ర), ఆకన్నగారి రజిత రెడ్డి (బీఆర్ఎస్), తొగరి భూషణ్ (యోగ తులసి పార్టీ), కుంట జీవన్ (అలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ), పి.సుచరిత రెడ్డి (స్వతంత్ర), కె.శ్రీనివాస్ (స్వతంత్ర), ఎస్.రాజేష్ (స్వతంత్ర) నామినేషన్లు దాఖలు చేశారని అన్నారు.

బోధన్ సెగ్మెంట్ నుండి సయ్యద్ అస్గర్ (స్వతంత్ర), పి.గోపి కిషన్ (శివసేన), ఎం.అమర్నాథ్ బాబు (బీ.ఎస్.పీ), గైని రాములు (ఇండియా ప్రజా బంధు పార్టీ), మొహమ్మద్ షకీల్ ఆమిర్ (బీ.ఆర్.ఎస్), డి.నాగరాజు (ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్), గంధం రాజేష్ (స్వతంత్ర), సాయం మురళి (ధర్మ సమాజ్ పార్టీ), హెచ్.భూపాల్ రెడ్డి (అలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ), ఏ.సుదర్శన్ రాజ్ (స్వతంత్ర), టి.సురేందర్ (యోగ తులసి పార్టీ), టి.నవీన్ కుమార్ (స్వతంత్ర), మహమ్మద్ అర్షద్ పాషా (స్వతంత్ర), డి.సుదర్శన్ రెడ్డి (ఎన్సీపీ), ఎస్.పాండు (బీ.ఎస్.పీ) అభ్యర్థులుగా నామినేషన్లు వేశారని అన్నారు.

బాన్సువాడ సెగ్మెంట్ నుండి ఏనుగు రవీందర్ రెడ్డి (కాంగ్రెస్), రమావత్ అంబర్ సింగ్ (కాంగ్రెస్), బి.హన్మంత్ రెడ్డి(యోగ తులసి పార్టీ), బామన్ అమర్ సింగ్ (స్వతంత్ర), ఎన్.ఈశ్వర్ (బహుజన సమాజ్ పార్టీ), యెండల లక్ష్మీనారాయణ (బీజేపీ), కాసుల బాలరాజు (కాంగ్రెస్), వి.మల్యాద్రి (స్వతంత్ర), తోట శ్రీకాంత్ (ధర్మ సమాజ్ పార్టీ), మామిండ్ల రాజు (స్వతంత్ర) అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారని అన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుండి జి.ఓంశంకర్ (ధర్మ సమాజ్ పార్టీ), ఎన్.రాజేష్ (స్వతంత్ర), షబ్బీర్ అలీ (కాంగ్రెస్), రాపెల్లి శ్రీనివాస్ (స్వతంత్ర), రాగి అనిల్ (స్వతంత్ర), బిగాల గణేష్ (బీఆర్ఎస్), మహేష్ బిగాల (బీఆర్ఎస్), దండి లత (బహుజన లెఫ్ట్ పార్టీ), వై.కన్నయ్య గౌడ్ (అలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ), బి.నగావత్ రావు (స్వతంత్ర), వై.నరేందర్ గౌడ్ (యోగ తులసి పార్టీ), మహమ్మద్ అబ్దుల్ ఖదీర్ మొహియుద్దీన్ (ఇండియన్ ప్రజా కాంగ్రెస్), మొహమ్మద్ జఫర్ అలీ (తెలంగాణ జన సమితి), ఎం.రాజ్ కుమార్ (ఇండియా ప్రజా బంధు), ఫజల్ కరీం(స్వతంత్ర), షేక్ ఇమ్రాన్ (బీ.ఎస్.పీ), జి.సంజీవ్ (రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా), లక్క అశోక్ (ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ), ఎం.డి.షహీద్ ఖాన్(ఆలిండియా నేషనల్ రక్ష సేన), ధన్ పాల్ సూర్యనారాయణ (బీజేపీ), సుజాత రాథోడ్ (భారత చైతన్య యువజన పార్టీ), ఎం.డి.అజీమ్ ఖురైష్ (స్వతంత్ర), ఎం.శివకుమార్ (స్వతంత్ర), మొహమ్మద్ మన్సూర్ అలీ (అన్నా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ), చింతల దశరథ్ (రాష్ట్రీయ సామాన్య ప్రజా అభ్యర్థులుగా నామినేషన్లను దాఖలు చేశారని వివరించారు. నిజామాబాద్ రూరల్ సెగ్మెంట్ నుండి ఆర్.భూపతి రెడ్డి (కాంగ్రెస్), కె.దినేష్ కుమార్ (బీజేపీ), ఏ.సుఖేష్ కుమార్ (స్వతంత్ర), చిమ్మల రాజేశ్వర్ (స్వతంత్ర), ప్రసన్న కుమార్ (భారత చైతన్య యువజన పార్టీ), ఎం.శేఖర్ (బీ.ఎస్.పి), ఎం.రాజశేఖర్ (ఎం-సీపీఐ), బి.గంగారెడ్డి (స్వతంత్ర), రావుట్ల ప్రశాంత్ (ధర్మసమాజ్ పార్టీ), తోట శ్రీనివాస్ (రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా) అభ్యర్థులుగా నామినేషన్లు సమర్పించారని అన్నారు. బాల్కొండ నియోజకవర్గం నుండి వేముల ప్రశాంత్ రెడ్డి (బీ.ఆర్.ఎస్), ఏలేటి అన్నపూర్ణ దేవి (బీజేపీ), పఝ్కిగోండ నర్సయ్య (బహుజన సమాజ్ పార్టీ), అబ్బగోని అశోక్ గౌడ్ (బహుజన లెఫ్ట్ పార్టీ), ఎం.బోజన్న (ధర్మసమాజ్ పార్టీ), ముత్యాల సునీల్ కుమార్ (కాంగ్రెస్), శ్రీనివాస్ గద్దె (అలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ), పి.యష్ పాల్ (యోగ తులసి పార్టీ), చెట్పల్లి శేఖర్ (భారత చైతన్య యువజన పార్టీ), ఈర్ల సాయిబాబు (స్వతంత్ర), కే.రఘునాథ్ (స్వతంత్ర) అభ్యర్థులుగా నామినేషన్ వేశారని కలెక్టర్ తెలిపారు.

కాగా, జిల్లాలో నామినేషన్ల ప్రక్రియ ముగిసే నాటికి మొత్తం 165 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆర్మూర్ సెగ్మెంట్ నుండి 35 నామినేషన్లు దాఖలు కాగా, బోధన్ సెగ్మెంట్ లో 28, బాన్సువాడలో 18, నిజామాబాద్ అర్బన్ లో 46, నిజామాబాద్ రూరల్ లో 20, బాల్కొండ నియోజకవర్గంలో 18 నామినేషన్లు వచ్చాయి.

అయితే కామారెడ్డి జిల్లాలోని జుక్కల్‌కు 17 నామినేషన్‌లు రాగా, కామారెడ్డి నుంచి 37 నామినేషన్‌లు దాఖలు అయ్యాయి. ఎల్లారెడ్డి నుంచి 16 నామినేషన్‌లు దాఖలు అయ్యాయి.

రోడ్డు ప్రమాదాలు జరగకుండా రైతులు సహకరించాలి

- జాతీయ రహదారులపై ఆనుకుని ఉన్న సర్వీస్ రోడ్డుపై ధాన్యం ఆరబెట్టొద్దు
- నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి
- లేకుంటే శిక్షలు తప్పవు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లాలో వరి ధాన్యంను జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, సర్వీసురోడ్డుల్లో ఎండబెట్టుకోవడంవల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా యని, ప్రమాదాలు జరగకుండా చూడాలని రైతు సోదరులకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ శుక్రవారం ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలలో చాలా మంది ప్రాణాలను సైతం కోల్పోయారని, చాలా మంది క్షతగాత్రులుగా మిగిలిపోతున్నారని తెలిపారు. . ముప్కాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 3న కాస్బాగ్ తాండ రోడ్డులో వరి ధాన్యాలు ఆరబెట్టడం వల్ల ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మహిళా ప్రమాదంలో మరణించిందని పేర్కొన్నారు. ధాన్యం ఎండబెట్టిన యాజమాని బాదావత్ గణపతి పై అండర్ సెక్షన్ 304 నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసినట్టు తెలిపారు. దీనికి గాను 10 సంవత్సరాల వరకు కఠిన కారాగారా శిక్ష విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ధాన్యం ఆరబెట్టడం ద్వారా జరిగిన ప్రమాదాల వివరాలును సీపీ వెల్లడించారు. 2021లో మొత్తం కేసులు 04 నమోదు కాగా అందులో ముగ్గురు మృతి చెందగా క్షతగాత్రులు ఒకరు ఉన్నారని తెలిపారు. 2022లో కేసులు ఆరు నమోదు చేయగా ఐదుగురు మృత్యువాత పడ్డారని ఒకరు క్షతగాత్రులుగా చికిత్స పొందారని పేర్కొన్నారు. 2023 లో ఈనెల 8 వరకు 5కేసులు నమోదు కాగా నలుగురు మృత్యువాత పడ్డారని ముగ్గురు క్షతగాత్రులుగా చికిత్స పొందారని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా వరి ధాన్యం జాతీయ రహదారులపై రాష్ట్ర రహదారులపై, సర్వీసు రహదారులపై ఆరబెట్టిన యాజమానికి 6 నెలల జైలు శిక్ష , వెయ్యి రూపాయల జరిమాన విధించడం జరుగుతుందని తెలిపారు. పబ్లిక్ మార్గంలో వరి ధాన్యం ఆరబెట్టడం ద్వారా ఏదైన వ్యక్తికి ప్రమాదం, ఆటంకం లేదా గాయం కలిగినట్లయితే వారు కోర్టు వారి ద్వారా శిక్షించబడుతారని పేర్కొన్నారు. జాతీయ రహదారుపై ధాన్యం ఆరబెట్టిన యాజమానికి ఒక నెల జైలు శిక్ష, రూ.500 జరిమాన విధించే ఆస్కారం ఉందని,ఆరబెట్టిన ధాన్యల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి సాధారణ గాయం అయిన యాజమానికి ఆరు నెలల జైలు శిక్ష రూ. 500 జరిమాన విధించే ఆస్కారం ఉందని తెలిపారు. ఆరబెట్టిన ధాన్యం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి తీవ్ర గాయాలు అయినచో, ఆరబెట్టిన యాజమానికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించే ఆస్కారం ఉందని పేర్కొన్నారు.

డిగ్రీ రెగ్యులర్, బ్యాక్ లాగ్ పరీక్షల నోటిఫికేషన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ డిగ్రీ కళాశాలల పరిధిలోని పరీక్షల నోటిఫికేషన్‌ను శుక్రవారం యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం. అరుణ విడుదల చేశారు. బిఏ /బీకాం/ బిఎస్సి /బి బి ఏ కోర్సులకు ఒకటవ, మూడవ, ఐదవ సెమిస్టర్ రెగ్యులర్, రెండవ, నాలుగవ,ఆరవ, సెమిస్టర్ బ్లాక్ లాగ్ పరీక్షలకు 2019 నుండి డిసెంబర్2023 వరకు అర్హులైన విద్యార్థులకు మాత్రమే నని తెలిపారు. ఫీజు చెల్లించడానికి చివరి తేదీ ఈనెల 21 వరకు ఉందని, 100 రూపాయల అపరాధ రుసుంతో 22 వరకు చెల్లించాల్సి ఉటుందని వివరించారు. పూర్తి వివరాలు తెలంగాణ యూనివర్సిటీ వెబ్‌సైట్లో పొందుపరచడం జరిగిందని తెలిపారు.

ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా మంగ్లారం భోజన్న నామినేషన్



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ నియోజకవర్గ ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంగ్లారం భోజన్న భారీ ర్యాలీగా వెళ్లి మూడవసెట్ నామినేషన్ శుక్రవారం రిటర్నింగ్ ఆఫీసర్‌కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అగ్రవర్ణాల పార్టీలు అన్ని ఒక్కటేనని అన్నారు. 90శాతం ప్రజల తరపున ధర్మ సమాజ్ పార్టీ - ధర్మ యుద్ధం మొదలైందని తెలిపారు. డబ్బు, మద్యం, మాంసం పంచకుండా రావాలని ఆమూడు పార్టీలకు సవాలు విసిరారు. నియోజకవర్గ ప్రజలంతా టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గెలిపిస్తే పేద ప్రజలకు సేవ చేస్తా అని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు రాజేశ్వర్, కైలాష్, ఉమేష్, మహేష్, నిశాంత్, వినయ్, రంజిత్, నవీన్, గంగాధర్, బాబూరావు, ఆత్మ గౌరవ్, వివిధ మండలాల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న చేరికలు

- పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఏర్గట్ల మండలం తొర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్.సి సెల్ అధ్యక్షులు దొన్పాల్ గణేష్, కాంగ్రెస్, బీఎస్పీ కార్యకర్తలు, తడపాకల్ గ్రామం నుండి బిజెపి, బీఎస్పీ నుండి యువజన సభ్యులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. భీంగల్ మండలం బెజ్జోరా గ్రామం నుండి 25 మంది యువజన సంఘాల సభ్యులు, మోర్తాడ్ మండలం షెట్పల్లి గ్రామం నుండి పలువురు కాంగ్రెస్ యువకులు పార్టీలో చేరారు. వేల్పూర్ మండలం లక్కోర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటి సోదరులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. వీరందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ఆధ్వర్యంలో పలువురు చేరిక

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ నియోజకవర్గం యొక్క ఎన్నికల సాధారణ పరిశీలకుడు జనరల్ అబ్జర్వర్ సుబ్ర చక్రవర్తి (ఐఏఎస్) శుక్రవారం బాల్కొండ మండల కేంద్రంలో పోలింగ్ బూత్ కేంద్రాలను పరిశీలించారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, గ్రంథాలయంలోని పోలింగ్ బూత్‌ను సుబ్ర చక్రవర్తి (ఐఏఎస్) పరిశీలించి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా నీటి సౌకర్యం, ర్యాంప్, కరెంటు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వారం రోజుల్లో మరోసారి పరిశీలించడం జరుగుతుందని అప్పటిలోగా కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

రేవంత్ రెడ్డి నామినేషన్‌కు తరలిన నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

టీపీసీసీ చీఫ్ ఎనుముల రేవంత్ రెడ్డి కామారెడ్డిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ కార్యక్రమం, బిసి డిక్లరేషన్ సభకు ఉండడంతో ఇందల్ వాయి మండలం నుండి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా టోల్ ప్లాజా వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎమ్మెల్యేగా బారి మెజార్టీతో విజయం సాధించి, రాష్ట్రంలో అధికారంలోకి కైవసం చేసుకుంటుందని అశాభావం వ్యక్తం చేశారు. తరలివెళ్ళిన వారిలో జిల్లా కిసాన్ కేత్ అధ్యక్షులు ముప్పా గంగారెడ్డి, ఎన్‌డిసిసిబి డైరెక్టర్ కోరట్ పల్లి అనంద్, మోతిలాల్ నాయక్, రాజన్న నారాయణ, మనోహర్, శ్రీనివాస్, వసంతరావు, గంగాధర్, వెంగల్, చాంద్ పాషా, రతన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



రేవంత్‌రెడ్డి నామినేషన్‌కు వెళ్తున్న నాయకులు

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ధర్మారం(బి) విద్యార్థినిలు ఎంపిక

- అభినందించిన ప్రిన్సిపాల్ సంగీత



హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థినిలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని ధర్మారం (బి)గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినిలు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సంగీత శుక్రవారం తెలిపారు. సదశివ్‌నగర్ మండలంలోని ఉప్పల్ వాయి గురుకుల పాఠశాల కళాశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో మం చి ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఈనెల 10 నుండి 12 వరకు మహబూనగర్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థా యి పోటీల లో కళాశాలకు చెందిన డి. నవనీత, ఎం. ప్రణీత, వి.యశస్వి ని,బి. వర్ష, జి. మేఘన పాల్గొంటారని అన్నారు. వారిని ప్రిన్సిపాల్, ఫిజి కల్ డైరెక్టర్ నిరాజరెడ్డి, పిఈటి జోష్ణ, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

జాడీజమాల్ పూర్‌లో బీఆర్ఎస్ ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని జాడి జమాల్పూర్ గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వివరించారు. కార్యక్రమంలో షేక్ మజర్ అలీ, యాపారు గోపి, భాస్కర్, నర్సా గౌడ్, యపారు లక్ష్మణ్, పులి అంజి. ,రాజా మియా, పవన్, దత్తు, యపారు సత్యనారాయణ ,శివాజీ ఆరిఫ్ ,మౌలానా, శంకర్, హైమత్ ఖాన్, నాగయ్య ,నర్సింలు పర్వేజ్, షేర్ ఖాన్, గంగయ్య , గంగమణి, శోభ, బేగం, లక్ష్మి, యపారు లాలమ్మ భానుబీ, గంగామణి, గోపరి మల్లవ్వ నోరవ, అనీస్ బేగం, కార్యకర్తలు పాల్గొన్నారు.

హంగర్గలో ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ -పొతంగల్

ధన్వంతరి జయంతి సందర్భంగా మండలంలోని హంగార్గ గ్రామంలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి వృద్ధులకు, ఇతరులకు మందులు పంపిణి చేశారు. ఈ శిబిరంలో ఆయుష్ డాక్టర్స్ ప్రేమలత, ఉమా, ఫార్మసిస్ట్ పురుషోత్తం, ఫార్మసిస్ట్ రమణ పాల్గొన్నారు, మందులు కూడా అందజేశారు. 79 మందికి చికత్స అందించారు. అవసరం ఉన్నవారికి మందులు అందజేశారు. ఈ సమావేశం నందు ఆరోగ్య విస్తరణ అధికారి మాట్లాడుతూ ప్రజలు నిత్యం శారీరకంగా శ్రమ ఉండాలని, నడక, యోగ నిత్యం జీవితం నందు ఒక భాగంగా ఉంచుకోవాలని తెలిపారు. పోషకహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉమ్మడి కోటగిరి మండల్ ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్, సూపర్ వైసర్ సాయికుమారి, ఆరోగ్య కార్యకర్త సుభాషిణి, ఆశకార్యకర్తలు సుమలత, సమతా, కారోబార్ హన్మాండ్లు పాల్గొన్నారు.



వైద్యచికిత్సలు చేస్తున్న వైద్యులు

అనాథ శవానికి అంత్యక్రియలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఐదు రోజుల క్రితం ఆనారోగ్యంతో మృతిచెందిన ఓ అనాథ వృద్ధ శవానికి అంత్యక్రియలను ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 3వ ఠాణా ఎస్.ఐ ప్రవిణ్ అనుమతితో శుక్రవారం దుబ్బ రోడ్డులోని సార్వజనిక్ శ్మశాన వాటికనందు నిర్వహించారు. ఆనాథగా చనిపోయిన వారికి అంతిమ సంస్కారాలు నిర్వహిస్తామని సేవా సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు అన్నారు. కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు మద్ది గంగాధర్, ఈ.సి మెంబర్ కాసుల సాయితేజ, కార్యవర్గ సభ్యులు మయూర్, జయదేవ్, 3వ ఠాణా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ కోతలు

- కల్లబొల్లి మాటలు నమ్మొద్దు
- కాంగ్రెస్‌కు ఓటేస్తే దళితబంధు పథకం బంద్
- బోనమెత్తిన బాజిరెడ్డి గోవర్ధన్


ప్రచారంలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ కోతలు మొదలౌతాయని,ప్రతి పక్షాల కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మొద్దని, కాంగ్రెస్‌కు ఓటేస్తే దళితబంధు పథకం బంద్ అవుతుందని, రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది కేసీఆర్ అని, ప్రత్యేక రాష్ట్ర తెలంగాణ సాధన కోసం మారుమూల గ్రామమైన కోరట్పల్లి ముందుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కోరట్ పల్లి, కోరట్ పల్లి తండా, సుద్దులం, లింగసముద్రం, యానంపల్లి తండా, మిట్టాపల్లి తండా, సాంపల్లి తండా, సాంపల్లి, సుద్దపల్లి, దేవపల్లి, దేవానగర్, ఒడ్డెరకాలనీ, అమతాపూర్ గ్రామాల్లో మాజీ ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. గంగాధర్ గౌడ్ తోకలిసి ఎన్నికల ప్రచారంలో బాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ పార్టీ అధినేత కేసీఆర్ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమం ప్రకటించిన తర్వాత అమరుల త్యాగాలకు గుర్తుగా కోరట్పల్లి గ్రామంలో నిర్మించిన తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించారని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఎన్నికల ప్రచారం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్తే అభివృద్ధి విషయంలో నిలదీయాలని, వారి మాటలు నమ్మితే ప్రజలు మోసపోతారని, గ్రామాలను అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను చేయాలని పిలుపునిచ్చారు.

దళితబంధును అమలు చేస్తే ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు ఆ పథకాన్ని ఆపాలని ఎలక్షన్ కమీషన్‌కు ఫిర్యాదు చేసి దళితబంధు పథకాలు రాకుండా చేశారని విమర్శించారు. ఎంపీగా గెలిపిస్తే నెల రోజుల్లోనే పసుపు బోర్డు తెస్తానని బాండ్ పేపర్ వ్రాసిచ్చిన ఎంపీ అరవింద్ ఐదేళ్లు గడిచిన పసుపు బోర్డు తేలేదని వారికి ఈ ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. గత కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని 45 ఏళ్ల పాలించారని, అప్పట్లో కరెంట్ 4-5 గంటలు మాత్రమే ఇచ్చేవారని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తూ రెండు పంటలకు నీరు ఇస్తున్న ఘనత సిఎం కేసీఆర్కే దక్కుతుందన్నారు. బీడీ పింఛన్‌కు సిఎం కేసీఆర్ కటాఫ్ డేట్ ఎత్తివేశారని, డిసెంబర్ 5 తర్వాత బీడీ కార్మికులందరికీ పింఛన్లు రానున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారికి కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేసేందుకు సీఎం ప్రత్యేక మెనిఫెస్టోలో ప్రకటించారన్నారు. కోరట్పల్లి గ్రామానికి బైపాస్ రోడ్డు, డబుల్ రోడ్డు కోసం నిధులు మంజూరుకు కషి చేస్తానన్నారు. అనంతరం సుద్దులం గ్రామంలో జరిగిన ప్రచారంలో పాల్గొన్నారు. కోరట్పల్లి గ్రామంలో సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంగళహారతులు, బోనాలతో బాజిరెడ్డి గోవర్ధన్‌కు మహిళలు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్టీ రూరల్ ఇన్చార్జివి. గంగాధర్ గౌడ్, మండల అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ నారాయణరెడ్డి, నాయకులు దాసరి ఇందిరా లక్ష్మీనర్సయ్య, సర్పంచ్లు నీరడి సుజన, అరుణ మహిపాల్, వెంకటేష్, నీల బలరాం,మోహన్రెడ్డి, సంతోష్, యూసుఫ్, నాయకులు నవీన్ రెడ్డి, పద్మారావు, మోహమ్మద్ యూసుఫ్,కో ఆప్షన్ సభ్యులు షేక్ నయీమ్, తదితరులున్నారు.

ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

- రాష్ట్ర సెక్టార్ అధికారులు
- పోలింగ్ కేంద్రాల పరిశీలన


మాట్లాడుతున్న రాష్ట్ర సెక్టార్ అధికారులు

నవతెలంగాణ-ముప్కాల్

మండలకేంద్రంలోని ఎన్నికల పోలింగ్ కేంద్రాలను శుక్రవారం రాష్ట్ర సెక్టార్ అధికారులు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు ఎలా వున్నాయో, ఇంకా కల్పించాల్సిన వసతులపై పరిశీలించారు. ముప్కాల్, నాగంపేట్ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. నీటి వసతి, విద్యుత్, టాయ్ లెట్స్, దివ్యంగుల కోసం రోలింగ్ ఇతరత్రా సౌకర్యాలను ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు వహించాలని ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీలు, రెవిన్యూ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, ఆర్ఐ గంగారాం, పంచాయతీ సెక్రెటరీలు విజయ్ కుమార్, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ రెడ్డి

- భారీ జనంతో ర్యాలీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణానికి చెందిన కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ రెడ్డి శుక్రవారం భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేశారు. డప్పు వాయిద్యాల మధ్య భారీ జన సమూహంతో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా గెలిపించి సేవ చేసుకునే అవకాశాన్ని ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పది లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ పంట పెట్టుబడి సాయంగా ఏడాదికి ఎకరానికి 15వేలు, భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12వేలు అందిస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో నెలకు 2500 జమ చేస్తామని, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న వినయ్‌రెడ్డి

ఎమ్మెల్యే బాజిరెడ్డిపై పాడిన పాటల సీడీ ఆవిష్కరణ

నవతెలంగాణ-మోపాల్

నిజామాబాద్ రూరల్ ఎంఎల్ఎ బాజిరెడ్డి గోవర్ధన్‌పై కోరి సత్యనారాయణ రచించిన రచించిన పాటల సీడీని బాజిరెడ్డి గోవర్ధన్, నుడా చైర్మన్, ఒలింపిక్ చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి కలిసి శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఈ పాటలను సత్యనారాయణ అద్భుతంగా రచించారని, దేవన్న పాటలు ఆమోఘంగా పాడారని వారిని అభినందిస్తూ కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మోపాల్ ఎంపీటీసీ ముత్తెన్న, మోపాల్ బీఆర్ ఎస్ నాయకులు జీవన్ రెడ్డి, నవనీత్ రెడ్డి, వికలాంగుల జిల్లా జాగృతి జిల్లా అధ్యక్షులు రాజన్న, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.


సీడీ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి

సామాన్యులకు ఇబ్బంది కల్గించకండి

- ఎన్నికల అబ్జర్వర్ శక్తి

నవతెలంగాణ-మాక్లూర్

వాహనాల తనిఖీల్లో సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కల్గించవద్దని ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ శక్తి ఐఎఎస్ తనిఖీ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని మాణిక్ బండార్, చిక్లి గ్రామాల శివారులో తనిఖీలు నిర్వహిస్తున్న కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాల్లో డబ్బులు దొరికితే ఏవిధంగా వ్యవహరించాలి. ఎలా రికార్డ్ చేయాలని తనిఖీ సిబ్బందిని అడిగి తెలుసుకొని, వారికి క్షుప్తంగా వివరించారు. రాజకీయ నాయకులను, కార్యకర్తలను తప్పని సరిగా తనిఖీలు చేపట్టాలని, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని, మహిళలను మహిళ పోలీసులే తనిఖీ చేయాలని అన్నారు. లేకుంటే వారిని బ్యాగుల చూపించాలని కోరాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల తనిఖీ సిబ్బంది డీఆర్డీపీ శ్రీనివాస్ చారి, సిఐ రాజశేఖర్ రాజు, ఎస్సై సుదీర్ రావు, తహశీల్దార్ షబ్బీర్, ఆర్ఐ షఫీ, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎన్నికల అబ్జర్వర్ శక్తి

క్రిష్ణవేణి ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్రంలో ఎన్నికల హుషారు పెరగడంతో విద్యార్థుల అవగాహన కోసం మండల కేంద్రంలోని క్రిష్ణవేణి హై స్కూల్లో శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఓటింగ్ విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారిగా విద్యార్థి రుచిత భాధ్యతలు నిర్వర్తించారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు వర్షిత్, రాహుల్, హన్ను గౌడ్, సానిక, యశ్వంత్ రిటర్నింగ్ అధికారి రుచిత వద్ద వద్ద నామినేషన్ వేశారు. అనంతరం వారికి వచ్చిన గుర్తులతో విద్యార్థుల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించుకున్నారు. అనంతరం పాఠశాలలో బ్యాలెట్ బాక్స్ పెట్టి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలతో ఓటు హక్కు వినియోగించుకోవడానికి విద్యార్థులు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో పూర్తిగా ఎన్నికల వాతావరణం నెలకొన్నది. అనంతరం బ్యాలెట్ బాక్స్ లోని ఓట్లను లెక్కించి ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థికి వర్షిత్ కు ధవీకరణ పత్రం జారి చేసి పలు అంశాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిలుక గంగప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ కుందారం సచిన్, ఉపాధ్యాయులు కమలాకర్, స్రవంతి, స్వప్న, రమ్య, మనోళ్ళ, రూపశ్రీ, సాహన్, తబసుమ్, నిఖిత, తదితరులు పాల్గొన్నారు.


ఉన్నత కాశాలలో మాక్ పోలింగ్

ఓటెందుకు..?

- ఇద్దరు వ్యక్తుల సంభాషణ
- ప్రముఖ రచయిత్రి డాక్టర్ అమృతలత రచన



నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంత ప్రాధాన్యం ఉందో ఇద్దరి వ్యక్తుల మధ్య కొనసాగిన సంభాషణను ఇతివృత్తంగా తీసుకొని పట్టణానికి చెందిన విజయ్ విద్యాసంస్థల అధినేత్రి డాక్టర్ అమృతలత సృజనాత్మక రచన ఓటు ఎందుకు...?

భారత దేశానికి స్వాతంత్రం వచ్చాక మనదైన సొంత రాజ్యాంగాన్ని రచించు కున్నాం.. ఇందులో భాగంగా వయోజను లందరికీ ఓటు హక్కు నిచ్చి ప్రజలే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని నిర్ణయించు కున్నాం.. తమ లక్ష్యాలను నెరవేర్చని ప్రభుత్వాలను ఓటు ద్వారా మార్చే హక్కు ప్రజలు ఎలా పొందుతారు ఈ పుస్తకంలో వివరించారు.

అనేక కారణాల వల్ల ఈ ఓటు హక్కు అనేది అనేక విమర్శలకు గురవుతున్నది. అందులో ఒక ముఖ్యమైన విమర్శ చాలామంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోక పోవడం ఎందుకు వినియోగించు కోవడం లేదన్న అంశాన్ని పరిశీలించి వాళ్ల తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి చెప్పిన కారణాలు సరైనవి కావని తన రచన ద్వారా అమృత లత నిరూపించే ప్రయత్నం చేశారు.

ఒక సంపుటిలో ఒక వ్యక్తి తాను ఓటు ఎందుకు వేయట్లేదో ఇలా చెప్పుకొచ్చాడు ..ఎన్నికల్లో నిల్చున్న వారిలో ఒకడు రౌడీ, మరొకడు ఫిరాయింపుదారుడు, మరొకడు భార్యను హింసించే వాడు, వేరొకరు మాఫియా గ్యాంగ్ లీడర్, ఆ నలుగురు నాకు ఇష్టం లేదు. అందుకే నేను ఓటు వేయను అని అంటాడు. అందుకు సమాధానంగా మరో వ్యక్తి ఇలా అంటాడు ఎవరు మంచివారు కారని కూర్చోకుండా నువ్వే ప్రజల్లోకి వెళ్ళు ..నువ్వు డబ్బు ఇచ్చి ఏదో ఒక పార్టీ టికెట్ సంపాదించి ఎన్నికల్లో పోటీ చేయాలనుకోకు ప్రజల సమస్యల పట్ల స్పందించు ...నీకంటూ గుర్తింపు తెచ్చుకో ..అప్పుడు డబ్బులు లేకపోయినా పార్టీలు నిన్ను వెతుక్కుంటూ వచ్చి టికెట్లు ఇస్తాయి. లేదనుకుంటే ఇండిపెండెంట్‌గా పోటీ చేయు ఓటర్లు కేవలం డబ్బుకే కాదు సామర్థ్యానికి ఓటు వేస్తారు అని ఉద్బోధించే సాంభాషణ ఓటేసేలా చేస్తాయి.

మరో సంపుటిలో మొదటగా విద్య అవిద్య, వేటిని హీనంగా చూడకు. హక్కులు బాధ్యతలు, దోస్తు- కటింగ్, అడిగేమి అడగకూడనివి ,ఓటు వేటు ,వినియోగయ-దుర్వినియోగం, బొంతు కంబల, విరక్తి, అనురక్తి, ఉట్టి, స్వర్గం, అర్థం, అపార్థం, ఓటు నోటు అంటూ వివిధ శీర్షికలతో ఇద్దరు వ్యక్తుల మధ్య ఓటు హక్కు పై జరిగే సంభాషణల రూపంలో ఈ పుస్తకాన్ని తీసుకొచ్చారు. ఈ పుస్తక సమీక్ష ద్వారా ఓటు విలువ తెలియజేస్తూ సందేశాత్మక రచనల్ని అందించిన విభూషిమని డాక్టర్ అమృతలత ఓటు ఎందుకు అని ప్రశ్నించిన వారికి ఈ సృజనాత్మక రచన తప్పక చదవాల్సిందే.

విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలి....



యువత విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలి. ఓటర్ల ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రజలకు సేవ చేస్తూ అభివృద్ధికి పాటుపడే నాయకులను గెలిపించుకోవాలి. విద్యావంతులు సానుకూలంగా మారితేనే ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుంది. పాలనలో అవినీతి తగ్గుతుంది.

డాక్టర్ అమృత లత, ప్రముఖ రచయిత్రి, విజయ్ విద్యాసంస్థల అధినేత్రి, ఆర్మూర్.

నామినేషన్ దాఖలు చేసిన జీవన్ రెడ్డి



నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఆశన్న గారి జీవన్ రెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. వీరి వెంట నాయకులు కోటపాటి నరసింహ నాయుడు, డాక్టర్ మధుశేఖర్, సంజయ్ సింగ్ బబ్లు తదితరులు ఉన్నారు. కాగా ధర్మసమాజ్ పార్టీ నుండి చెరుకు ప్రేమ్ కుమార్, బిజెపి పార్టీ నుండి రెండవ నామినేషన్ పైడి రాకేష్ రెడ్డి, బహుజన సమాజ్ పార్టీ నుండి గండికోట రాజన్న, ఇండిపెండెంట్లుగా రాజేష్, అశోక్, రాజేందర్ తదితరులు నామినేషన్లు దాఖలు చేశారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

నవతెలంగాణ-రెంజల్



కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న నాయకులు

మండలం లోని బాగేపల్లి గ్రామంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ కార్యకర్తలు గడపగడపకు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ప్రచారానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి సాయి కిరణ్, ఉప్పరి నాగయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి కళా ఉత్సవంలో
కస్తూర్బా విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు జిల్లా స్థాయి కళా ఉత్సవంలో తమ ప్రతిభను చాటుకున్నారు. శుక్రవారం జరిగిన ఫోక్ డాన్స్ విభాగంలో విద్యార్థిని ఆర్. నందిని ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని గెలుపొందింది. అదేవిధంగా సోలో డ్రామా విభాగంలో బి. మహిత అత్యుత్తమ ప్రతిభను కనబరచడం ద్వారా మొదటి స్థానంలో నిలిచింది. జిల్లాస్థాయి కళ ఉత్సవంలో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం ద్వారా మొదటి బహుమతి సాధించడం పట్ల పాట గోశాల ప్రత్యేక అధికారిని గంగామణి హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన నందిని, మహితను ప్రత్యేక అధికారిణి తోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.



కళా ఉత్సవంలో ప్రతిభ చూపిన విద్యార్థులు

వారందరికీ సముచిత స్థానం కల్పిస్తాం

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి

కాంగ్రెస్‌లో చేరిన పలువురు ప్రజా ప్రతినిధులు



పార్టీ కండువాలు వేస్తున్న భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఇందల్ వాయి మండలంలోని గన్నారం గ్రామ మాజీ ఎంపీటీసీ డాక్టర్ శ్రీనివాస్, హరిచంద్ నాయక్, డిచ్ పల్లి మండలం లోని మిట్టపల్లి మాజీ సర్పంచ్ రాజు, షేక్ సలీం బీఆర్ఎస్ పార్టీని వీడి శుక్రవారం రాత్రి నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో అందరూ కలిసి కట్టుగా గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, ఇందల్ వాయి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, పోలసాని శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ కోరట్ పల్లి ఆనంద్, ఉప సర్పంచ్ గాండ్ల బైరయ్య, రాజన్న, మోతిలాల్, శ్రీనివాస్,గంగ నర్సయ్య, వసంతరావు, నారాయణ, రతన్, సాయందర్,భామని గంగాధర్ పందిన కిషన్, నర్సయ్య, గన్నారం గ్రామం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు చేరారు.

బాధితునికి సెల్‌ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రానికి చెందిన ఇర్ఫాన్ హైమద్ తన మొబైల్ ఫోన్ ఐదు నెల క్రితం పోగొట్టుకున్నాడు. ఈ విషయమై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా సి ఈ ఐ ఆర్ సిస్టం ద్వారా సెల్ ఫోన్ ను గుర్తించి శుక్రవారం బాధితుడు ఇర్ఫాన్ హైమద్ కు అందజేసినట్లు బాల్కొండ ఎస్సై కే గోపి తెలిపారు.

మెండోర :మెండోర పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్గటూర్ గ్రామానికి చెందిన కట్ల.నర్సయ్య పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను కనుక్కుని ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం అప్పగించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.. నర్సయ్య ఫోన్ పోయిందని ఫిర్యాదు ఇవ్వగా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను పట్టుకున్నామన్నారు. దొరికిన మొబైల్‌ని బాధితుడి కి శుక్రవారం ఎస్సై శ్రీనివాస్ యాదవ్ అందజేవారు.

జెంటిల్ కిడ్స్ పాఠశాలలో దీపావళి సంబరాలు

నవతెలంగాణ-ఆర్మూర్



పట్టణంలోని జెంటిల్ కిడ్స్ పాఠశాలలో శుక్రవారం దీపావళి పండుగ సంబరాలు నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపావళి పండుగ ఘనంగా జరిగింది. పిల్లలందరూ దీపాలను వెలిగించి ఆనంద ఉత్సాహాల మధ్య పండుగ జరుపుకున్నారు. దీపావళి విశిష్టత గురించి పాఠశాల కరస్పాండెంట్ గుజరాతి ప్రకాష్ వివరించి పిల్లలకు దీపావళి శభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దింది విజయ్ హై స్కూల్

- సినీనటి రాజశ్రీ
- ఘనంగా 42వ వార్షికోత్సవం



నవతెలంగాణ-ఆర్మూర్

42 సంవత్సరాలుగా పాఠశాలను నడుపుతూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దిన విజయ్ హై స్కూల్ సేవలు అభినందనీయ మని సినీ నటి రాజశ్రీ అన్నారు. పట్టణంలోని విజయ్ హై స్కూల్ 42వ వార్షికోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. మొదట జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచి ఏ ఏ రంగాలలో ప్రతిభ చూపుతారో గమనించి వారిని ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం గర్వ కారణం అని అన్నారు. కార్యక్రమంలో విజయ్ విద్యా సంస్థల అభినేత్రి డాక్టర్ అమృతలత, ప్రిన్సిపాల్ కవిత దివాకర్ తదితరులు పాల్గొన్నారు.. వార్షికోత్సవంలో భాగంగా విద్యార్థిని విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

బీఆర్ఎస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదు

- టీడీపీ పార్లమెంట్ ఇన్‌చార్జి అధ్యక్షులు దేగం యాదాగౌడ్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ


మాట్లాడుతున్న యాదాగౌడ్

బీఆర్ఎస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదని, బీఆర్ఎస్‌కు ఓట్లు వేయమని అడగటానికి వస్తే తరమి కొట్టాలని టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ అధ్యక్షులు దేగాం యదాగౌడ్ అన్నారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ముఖ్య కార్యకర్తలతో టిడిపి కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఈ సారి ఎన్నికలో పోటీ చేయట్లేదని అన్నారు. కార్యకర్తలు అభిమానులు సహనం కోల్పోవద్దు అని, సమయమనం పాటించాలని సూచించారు. బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదని మండి పడ్డారు. కార్యక్రమంలో అర్బన్ ఇంఛార్జి వినోద్ కుమార్, కొఎడి నర్సింలు, కళ్యేద గంగాధర్, బోబ్బ నరసింహ, అర్బన్ సీనియర్ నాయకులు అంబిక సత్యనారాయణ, శంకర్ ముదిరాజ్, లవంగ రాజు, అశోక్ అర్శపాల్లి, రాజేశ్వర్, హరీష్, వెంకటేష్,లక్ష్మి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో పొరపాట్లు జరగకుండా సంయమనం పాటించాలి

నవతెలంగాణ-రెంజల్

రాబోయే ఎన్నికల నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం రెంజల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా సంయమనంపాటించాలన్నారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలను జరుపుకోవాలని ఆయన సూచించారు. సాధ్యమైనంతవరకు ఘర్షణలకు తావివకుండా విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరికలు


పార్టీలోకి ఆహ్వానించిన భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని డిచ్‌పల్లి మండలం లోని కోరట్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు బీఅర్ఎస్ పార్టీని వీడి శుక్రవారం నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారిలో చెమ్మట్టి రాకేష్, మర్కంటి శ్రీనివాస్, సూరసాని పండరి, ఎర్రం గంగాధర్, నాయకులు డాక్టర్ జాహుర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

నవతెలంగాణ-మెండోర


రాజరెడ్డి మృతదేహం

దుదిగాం గ్రామ శివారులో కోతి దేవుడు గుడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్ వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా మాదాపూర్ గ్రామానికి చెందిన ఎలాల రాజ రెడ్డి (71) కొడిచర్ల గ్రామం నుండి ఆయన మోటార్ సైకిల్‌పై మాదాపూర్ వెళ్తున్నారు. ఈక్రమంలో దూదిగం గ్రామ శివారులో ఎన్ హెచ్ 44 జాతీయ రహదారి కోతి దేవుడు వద్ద రాజరెడ్డి మాదాపూర్ వైపు యు టర్న్ తీసుకుని వెళ్ళే సమయంలో ఆర్మూర్ వైపు నుండి వస్తున్న కారు వెనుక వైపు నుండి ఢీకొంది. ఈప్రమాదంలో రాజారెడ్డి రోడ్‌పై పడి బాడీకి, తలకు బలమైన గాయాలు తగలడంతో రాజరెడ్డి అక్కడిక్కడే మరణించాడు. మృతుని కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

- ఎస్‌జీఎఫ్ జిల్లా క్రీడాకారుల ఎంపికలు



ఎంపికల్లో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మినీ స్టేడియంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి సంగీతరావు ఆధ్వర్యంలో 67వ ఎస్‌జిఎఫ్ జిల్లా అండర్ 17 హాకీ బాలుర క్రీడాకారులు ఎంపికలు శుక్రవారం నిర్వహించారు. ఈ ఎంపికలకు నిజామాబాద్ జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో నిర్వహించే కామారెడ్డి -నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల సెలక్షన్స్‌లో పాల్గొంటారని అన్నారు. ఈ ఎంపిక కార్యక్రమానికి ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి సంగీతరావు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు టీ.విద్యాసాగర్ రెడ్డి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని ఎంపికలను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లా డుతూ.. నిజామా బాద్ జిల్లా ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలవడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం కూడా జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లాకు పేరు తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, కోశాధికారి సురేందర్, హాకీ సంఘ సభ్యులు చిన్నయ్య, నాగేష్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజేష్ శ్రీకాంత్ రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు హైదర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లికొండ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్లలో చేతి గుర్తుకు ఓటేసి డాక్టర్ భూపతి రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఇచ్చి గ్యారెంటీలలో రైతులకు గిట్టుబాటు ధర, 200 యూనిట్లు ఉచిత కరెంటు, చదువుకున్న మహిళలకు ఎలక్ట్రికల్ స్కూటీ, నిరుద్యోగ భృతి 3016 రూపాయలు, గృహ లక్ష్మి ద్వారా 5 లక్షలు, తెలంగాణలో మహిళలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఫ్రీగా ఇవ్వనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సొప్పరి వినోద్, మునిపల్లి సర్పంచ్ చిన్న సాయి రెడ్డి, భాస్కర్ రెడ్డి, రమేష్, మాజీ సర్పంచ్ నర్సారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు, జిల్లా జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్, యువజన విభాగం ఉపాధ్యక్షులు మున్నూరు ప్రణయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

షకీల్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-రెంజల్


ప్రచారం చేస్తున్న నాయకులు

మండలంలోని కూనేపల్లి, బోర్గం గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం గడపగడపకు ప్రచారానికి స్వీకారం చుట్టారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ షకీల్ అమేర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ ఫ,లాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కోనేపల్లి ఉపసర్పంచ్ మల్లేష్, గంగాధర్, బోర్గం గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ మొయినుద్దీన్, పార్థసాయిరెడ్డి, లక్ష్మణ్, డైరెక్టర్ కదిర్ పాషా, బాజన్న తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు


బీఆర్ఎస్‌లో చేరిన పలు పార్టీలవారు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జక్రాన్‌పల్లి మండలం నారాయణపేట గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ కార్యకర్తలు 40 మంది సర్పంచ్ రబ్బా వెంకట్ , ఎంపీపీ కుంచాల విమల రాజు ఆధ్వర్యంలో శు క్రవారం రోజున ధర్పల్లి జెడ్పీటిసి జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు బాజిరెడ్డి జగన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. టీఆర్ఎస్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినమని కార్యకర్తలు తెలిపారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ కుంచాల విమల రాజు, మాజీ ఎంపీపీ మైదం రాజన్న, వార్డ్ మెంబర్ అనిల్, సన్నీగౌడ్, బీమా, శ్రావణ్, సోను, కిరణ్, అరుణ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అత్యధిక లీడింగ్ వచ్చేలా కృషిచేయాలి

కమ్మర్‌పల్లిలో బూత్ కమిటీ సమావేశం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 135వ బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ ఇంచార్జి బద్దం రాజశేఖర్ మాట్లాడుతూ.. ఈనెల 30న జరిగే ఎన్నికల సమరంలో ప్రశాంత్ రెడ్డినికి మండలంలోని అన్ని బూత్‌ల కంటే 125 బూత్ లో అత్యధిక లీడింగ్ వచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. తద్వారా ప్రశాంత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దామని వివరించారు. కార్యకర్తలు గ్రామంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి చేసిన అభివృద్ధిని ఇంటింటికి తీసుకువెళ్లాలన్నారు. బూత్ స్థాయిలో ఉన్న ఓటర్లను కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించాలన్నారు. ప్రశాంత్ రెడ్డి గెలుపుతో గ్రామ అభివృద్ధి ముడిపడి ఉందన్న విషయాన్ని ఓటర్లకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, ఉప సర్పంచ్ పాలెపు చిన్న గంగారం, నాయకులు కోరే నర్సయ్య, చంటి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన అంబర్ సింగ్

నవతెలంగాణ-వర్ని

చందూర్ మండల జడ్పీటీసీ అంబర్ సింగ్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నుంచి బాన్సువాడ అభ్యర్థిగా నామినేషన్‌ను ఎలక్షన్ రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఆయనతో పాటు వైస్ ఎంపీపీ దశ గౌడ్, మండల అధ్యక్షులు పి. శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

దోమల నివారణకు ఫాగింగ్



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్‌లో దోమల బెడదను తగ్గించడానికి మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా శుక్రవారం కాలనీలలో ఫాగింగ్ నిర్వహించారు.

కారుగుర్తుకు ఓటు వేస్తాం

- తీర్మానం కాపిని అందజేసిన ముదిరాజ్ సంఘ సభ్యులు



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ కుల సభ్యులు శుక్రవారం ధర్పల్లి జడ్పీటిసి బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సుమారు 54 కుటుంబాలు గ్రామంలోని పెద్దమ్మ గుడి వద్ద కారు గుర్తుకు ఓటు వేస్తామని తీర్మానం చేశారు. తీర్మాన కాపిని బాజిరెడ్డి జగన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్నామని అన్నారు. కార్యక్రమంలో మండల ఎంపిపి కుంచాల విమల రాజు, గ్రామ సర్పంచ్ కందుల లింగన్న, ఎంపిటిసి అంకం లక్ష్మీ ప్రకాష్, చిత్తం మహేష్, మాజీ ఎంపిటిసి నీలం భూమన్న, సుభాష్, లింబాద్రి, ధర్పల్లి గంగాధర్, గంగాధర్, సంజయ్, మాజీ ఎంపీపీ మైదం రాజన్న, అరుణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తో సాగు పండుగైంది..

- కరువు ఎరుగలే
- పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

గతంలో ఒక పంట వేస్తే మరో పంటకు నీళ్ల ఉండేవి కావని, ఒక పంట నష్టపోయేవారమని, ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తర్వాత తెలంగాణ నేల కరువు ఎరగలేదని, ఏడాదికి రెండు నుంచి మూడు పంటలు సాగుచేసుకుంటున్నట్టు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. నీటి సౌకర్యం కల్పించడంతో పంటలు పుష్కలంగా పండుతున్నాయని తెలిపారు. శుక్రవారం బాన్సువాడ మండలంలోని బోర్లం, ఇబ్రహీంపేట తాండా, ఇబ్రహీంపేట, రాంపూర్ తాండా, రాంపూర్, పులికుచ్చ తాండా, కొల్లూరు, నాగారం గ్రామాల్లో ఎన్నికల ప్రచా టరం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్



ప్రచారంలో మాట్లాడుతున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి

పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ముందస్తు పంటను సాగు చేయాలని మార్చి నెల వచ్చేలోగా పంటలు కోతకు వచ్చేలా చూడాలని అని అన్నారు.

తన జీవితం అంతా ప్రజాసేవకేనని, ఇతర నాయకుల వలే నాకు ఎలాంటి వ్యాపారాలు లేవని, పూర్తిస్థాయిలో రాజకీయ నాయకుడినని తెలిపారు.

బాన్సువాడ నియోజక వర్గంలో ఎన్నో ఏండ్లుగా బీడుగా ఉన్న భూములను.. తన హయాంలో చెరువులు, రిజర్వాయర్లు, ఎత్తిపోతల పథకాలు నిర్మించి బాన్సువాడ నియోజకవర్గంలో సస్యశ్యామలం చేసినట్టు తెలిపారు. కళ్యాణి ప్రాజెక్ట్, సింగితం రిజర్వాయర్ హాజీపూర్ రిజర్వాయర్, పలు గ్రామాల్లో చెరువులు మంజీరా పరిహార ప్రాంతంలో ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు అందించి బీడు భూములకు సాగుభూమిగా మార్చామన్నారు. నియోజవర్గ ప్రజలు మరో ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి సీనియర్ నేత పోచారం సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారం, సీనియర్ నాయకులు అంజిరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడులు



అక్రమంగా మద్యం పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎక్సైజ్ అధికారులు అక్రమంగా నిల్వ ఉంచిన మద్యంపై దాడులు నిర్వహించగా బాన్సువాడ డివిజన్ నసురుల్లాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో ఓ వ్యక్తి వద్ద నుంచి అక్రమ నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం సమాచారం మేరకు బాన్సువాడ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ 48 వేల రూపాయల విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నామని, కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్స్ పెక్టర్ తేజస్విని హెడ్ కానిస్టేబుల్ వై విఠల్, ఎండి సర్ఫుద్దీన్, జే, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బార్దన్ కార్మికుల కూలీరేట్లు పెంచాలి

- గన్ని బ్యాగ్ మర్చంట్స్ యాజమాన్యాలకు డిమాండ్ నోటీస్ అందజేత

నవతెలంగాణ-కంఠేశ్వర్

బార్దన్ కార్మికుల కూలి రేట్ల పెంపు, ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం నిజామాబాద్ బార్దాన్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ గన్ని బ్యాగ్స్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సయ్యకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. నగరంలో 3 వేలకు పైగా బార్దాన్ కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. బార్దాన్ కార్మికులు, గన్ని బ్యాగ్ యాజమాన్యాల మధ్య రెండు సంవత్సరాలకు ఒకసారి కూలీరేట్లు ఒప్పందం జరుగుతుందని తెలిపారు. నేటితో ఆ ఒప్పందం గడువు ముగియడంతో కూలీ రేట్లు పెంచాలని యాజమాన్యాలకు వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. దుకాణాల వద్ద స్థానిక కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా పని కల్పించాలని అన్నారు. దీపావళి పండుగ అనంతరం చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించుకుందామని అధ్యక్షులు నరసయ్య హామీ ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో బార్దాన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దాండే రాము, ప్రధాన కార్యదర్శి షేక్ ఇమామ్ నాయకులు గంగాధర్, కిషన్, అబ్దుల్, విజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కర్నాటకలో ఉన్న పింఛన్లను పీకేస్తున్న కాంగ్రెస్

- సామాన్యుడి జేబుదొంగ

ప్రధాని మోడీ : వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కర్నాటకలో నమ్మి ఓటేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉన్న పింఛన్లను పీకేస్తున్నదని మంత్రి, బాల్కొండ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. పది గంటల కరెంటు హామీ ఇచ్చి ఐదు గంటలు కూడా ఇవ్వకుండా రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్నారన్నారు. మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం రైతులకు తెలంగాణ లాంటి ఒక్క సాయమైనా చేయడం లేదన్నారు. వేల్పూర్ మండలం అక్లూర్, జాన్కంపేట్, సాహెబ్‌పేట్ గ్రామాల్లో ఆయన శుక్రవారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తన నెత్తి మీద అమ్మవారుందేమో.. కేసీఆర్ సహకారం ఎలాగూ ఉంది.. అందుకే బాల్కొండ నియోజకవర్గంలో ప్రజల కోసం తలపెట్టిన పనులన్నీ దాదాపుగా వందశాతం చేయించగలిగానని అన్నారు.

అక్లూర్‌లో మంత్రి ఎన్నికల ప్రచారం కోసం బంజిరి పటేల్ పద్మ అనే మహిళ ఐదు వేల రూపాయల ఎన్నికల ఖర్చు కోసం విరాళాన్ని అందించారు. అక్లూరు, జాన్కంపేట్, సాహెబ్‌పేట్ గ్రామాలకు అడిగినవన్నీ, అడగనవి కూడా చేసి పెట్టానని గుర్తు చేశారు. చెక్ డ్యాం నిర్మాణంతో భూములకు, బోరు బావులకు శాశ్వతంగా ప్రాణం పోశానన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి పుట్టిన గడ్డ జాన్కంపేట గ్రామమని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. జాన్కంపేట బిడ్డ జీవన్‌రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడిగా సైతం ఉన్నారన్నారు. రెండు పర్యాయాలు ఆర్మూర్ ఎమ్మెల్యేగా గెలిచి మూడోసారి కూడా మంచి మెజారిటీతో



ప్రచారంలో మాట్లాడుతున్న వేముల ప్రశాతంత్‌రెడ్డి

గెలబోతున్నారన్నారు.

కర్నాటకలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలంటే రెండు లక్షల రూపాయలు కట్టాల్సిందేనన్నారు. ప్రతీ ఏడాది పదివేల రూపాయల బిల్లు చెల్లించాల్సిందేనన్నారు. తెలంగాణలో గ్రామ గ్రామానా కాంటాలు పెట్టి పంట ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లోకే డబ్బులు కేసీఆర్ ప్రభుత్వం వేస్తున్న విషయం తెలిసిందేనన్నారు. అదే మహారాష్ట్రలో అయితే నియోజకవర్గానికి ఒకటి, రెండుకు మించి కాంటాలు ఉండవని, పదిశాతం ధాన్యాన్ని కూడా అక్కడి బీజేపీ ప్రభుత్వం కొనదని చెప్పారు. అందుకే అటు కాంగ్రెస్ కాంగ్రెస్ వాళ్ల కర్నాటకకు, ఇటు బీజేపీ వాళ్ల మహారాష్ట్రకు వెళ్లి చూసి రావాలని... నేను చెప్పింది నిజమైతే బీఆరెస్‌కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ప్రధాని మోడీ ధరలు పెంచుతూ సామాన్యుడి జేబుదొంగగా మారారన్నారు. ఆసరా పింఛన్, రైతుబంధు లాంటి డబ్బు సహాయ పథకాలతో సామాన్యుడి ఇంటికి సంపద పంపుతుంటే .. మోడీ సర్కారు కేసీఆర్ ఇచ్చిన సంపదను ధరలు పెంచుతూ కొల్లగొడుతున్నదని విమర్శించారు.

బీఆర్ఎస్ పార్టీకి అంబం (వై) సర్పంచ్ రాజీనామా

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని అంబం(వై) సర్పంచ్ పీసుక గంగా ప్రసాద్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్టు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాను పార్టీ కోసం పాటుపడుతున్నప్పటికీ కొందరు ప్రజాప్రతినిధులు, నాయకులు తనను గుర్తించడం లేదని బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఆయనతోపాటు రాములు, లక్ష్మణ్ వార్డు సభ్యులు సంజీవ్, లక్ష్మణ్ ఉన్నారు.



బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన సర్పంచ్

నామినేషన్‌కు తరలిన నాయకులు



నామినేషన్‌కు వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

నవతెలంగాణ-నిజాంసాగర్

బీఆర్ఎస్ అభ్యర్థి హన్మంత్‌షిండే నామినేషన్ వేసిన సందర్భంగా శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల నుంచి ఆ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివెళ్లాయి. వైస్ ఎంపీపీ మనోహర్ మాట్లాడుతూ తమకున్న బలం ప్రజలే అని, వారే మరోసారి షిండేను గెలిపిస్తారని అన్నారు. ప్రతి ఒక్క గ్రామంలో ప్రతి ఒక్క ఇంటికి కేసీఆర్ పథకం వెళుతుందని తెలిపారు. ఈసారి షిండే భారీ మెజార్టీతో గెలవనున్నారని, మిగతా పార్టీ వారికి డిపాజిట్లు దక్కవని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్లూరు గ్రామ సర్పంచ్ ఖాసీం సాబ్ విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు హైదరాబాద్‌లో జరిగే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఎడపల్లి

నేడు హైదరాబాదులో జరిగే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్. బోధన్ నియోజకవర్గ ఇంచార్జీ ఆకారం రమేష్. కోరారు. నేడు జరిగే 'మాదిగల విశ్వరూప మహాసభ' ఛలో హైదారాబాద్ వాల్ పోస్టర్ శుక్రవారం మండలకేంద్రంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రిజర్వేషన్ల వర్గీకరణే లక్ష్యంగా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగే ఈ మహాసభకు ముఖ్య అతిథిగా భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరౌతున్నారని తెలిపారు. మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు నవంబర్ 11న హైదారాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌కు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అంతిమ యాత్ర పాడె అందజేత



అంతిమయాత్రకు పాడె అందజేత

నవతెలంగాణ-ఎడపల్లి

తల్లి జ్ఞాపకార్థం అంతిమయాత్రకు పాడె శుక్రవారం గ్రామ పంచాయతీకి అందజేసినట్టు గ్రామస్తుడు మిద్దె సంతోష్ తెలిపారు. గ్రామయువకుల ఆధ్వర్యంలోసర్పంచ్ విజయ్, ప్రాథమిక సహకార సంఘం జానకంపేట అధ్యక్షులు మిద్దె నరేందర్‌కు అందజేశామన్నారు. ఇకమీదట అంతిమయాత్ర పల్లకి అవసరమున్నవారు కులమతాలకు అతీతంగా ఉచితంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మిద్దె సంతోష్ ను గ్రామస్తులు అభినందించారు.

వాలీబాల్ పోటీలకు ఎండి.నోమాన్ ఎంపిక



ఎంపికైన నోమాన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈ నెల 10,11,12 తేదీల్లో సిద్దిపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే అండర్ 19 వాలీబాల్ పోటీలకు డిచ్ పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎం.డి నోమాన్ ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ చంద్ర విట్టల్ శుక్రవారం తెలిపారు. నోమాన్‌ను అభినందించి కళాశాల పేరు ప్రఖ్యాతులు గావించే విధంగా పోటీల్లో మంచి ప్రతిభ కనబరచాలని సూచించారు.

కేసీఆర్‌ను గద్దె దించడమే లక్ష్యం

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని పలు గ్రామాల నుండి కాంగ్రెస్ అభ్యర్థి అయినా తోట లక్ష్మీ కాంతారావు నామినేషన్ దాఖలు చేయడానికి పలు గ్రామాలనుండి అభిమానులు కార్యకర్తలు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చారు. బొగ్గు గుడిసె నుండి మద్నూర్ వరకు బైక్ ర్యాలీతో భారీగా అభిమా నులు తరలివచ్చారు. ఈ సందర్భంగా మండల నాయకుడు పెద్ది హన్మండ్లు మాట్లాడుతూ మండలంలో ఇప్పటివం కు మండలంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఏ గ్రామా నికి వెళ్లిన సరేనా రోడ్డు సౌకర్యం కూడా లేదని ఆయన అ న్నారు. జుక్కల్ నియోజకవర్గానికి సరైన నాయకుడు వచ్చా డని కచ్చితంగ తోట లక్ష్మీకాంతరావును ఎమ్మెల్యేను చేయ డానికి కాంగ్రెస్ కార్యకర్తలు రాత్రింబవళ్లు కష్టపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బుడిమి మైసయ్య పెద్ది అంజయ్య గొల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ దాఖలు చేయడానికి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

ప్రవీణ్ శర్మ కి “తానా” ఆహ్వానం

నవతెలంగాణ-ఏర్గట్ల


ప్రవీణ్ శర్మ

మండలంలోని తడపాకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా ల తెలుగు పండితులు ప్రవీణ్ శర్మకు అరుదైన గౌరవం దక్కింది. ఆయ నకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా” వారి ఆధ్వర్యం లో ప్రపంచ సాహిత్య వేదిక అంతర్జాల సమావేశంలో “నేటి బాల రచయితలే రేపటి మేటి రచయితలు” అనే అంశం పైన ప్రసంగించవలసిందిగా ఆహ్వానం అందింది. ఈనెల 26న ఈ అంతర్జాల సమావేశం ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరికి మాత్రమే ఈ ఆహ్వానం అందగా.. అందులో ప్రవీణ్ శర్మ ఒకరు..ఈ సందర్భంగా ఆయన నవతెలంగాణ తో ముచ్చటిస్తూ...ఇది ఒక గొప్ప అదష్టమని, ప్రపంచ సాహిత్య వేదికపై తనకు ఆకాశమిచ్చిన తానా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

10 ఏండ్లలోనే 60 ఏండ్ల అభివృద్ధి

- కాంగ్రెస్, బీజేపీకి అవకాశం ఇస్తే ఏమీ మారలేదు
- బిగాల నామినేషన్‌లో ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ప్రజలు 54 ఏండ్లు కాంగ్రెస్‌కు, ఆరేండ్లు బీజేపీకి అవకాశం ఇచ్చారని, కానీ ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బిగాల గణేశ్ గుప్త.. కేవలం పదేండ్లలోనే 60 ఏండ్ల అభివృద్ధి చేసి చూపించారని అన్నారు. బిగాల గణేష్ గుప్తా నిజామాబాద్ అర్బన్ ప్రజలకు ఎంత చేశాడో స్థానికులందరికీ తెలుసని అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వయంగా కారు


స్వయంగా కారు నడుపుతున్న కవిత

నడుపుతూ ఎమ్మెల్యే గణేష్ బిగాలని నామినేషన్ కేంద్రానికి తీసుకెళ్లి నామినేషన్ వేశారు. అనంతరం మీడియాతో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేష్ గుప్తా మాట్లాడుతూ.. రెండు సార్లు అర్బన్ ప్రజలు గెలిపించారని, అభివృద్ధి పనులు చేసి చూపానని, మరోసారి ఆశీర్వదించి అండగా నిలిస్తే.. మరిన్ని అభివృద్ధి పనులు చేస్తానని అన్నారు.

అనంతరం కవిత మాట్లాడుతూ ఎమ్మెల్యే మీకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న ఎప్పటికప్పుడు అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేశారని అదేవిధంగా ఈసారి ఎన్నికలలో పోటీ చేస్తున్న సందర్భంగా నిజామాబాద్ ప్రజలు ఆలోచించి నిజామాబాద్ అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, బిఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు, సలహాలు, సూచనలకు
పరిశీలకులను సంప్రదించొచ్చు

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు
- నియోజకవర్గాల వారీగా అధికారులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జిల్లాలో ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. రాష్ట్ర శాసన సభ ఎన్నికల సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఎన్నికల పరిశీలకులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ గౌతమ్ సింగ్(ఐ.ఏ.ఎస్), వ్యయ పరిశీలకులు పాటిల్ చిన్మయి ప్రభాకర్, బోధన్, బాన్సువాడ నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ లలిత్ నారాయణ్ సింగ్ సందు(ఐ.ఏ.ఎస్)లను కలిసి జిల్లాలో ఎన్నికల నిర్వహణ తీరుతెన్నులను కలెక్టర్ క్లుప్తంగా వివరించారు.

జిల్లాలోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్ శాసనసభ నియోజకవర్గాలకు వ్యయ పరిశీలకులుగా పాటిల్ చిన్మయ్ ప్రభాకర్ ఉన్నారని, ఎన్నికల వ్యయ సంబంధిత


మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

అంశాలపై ఫిర్యాదులు చేయదలచిన వారు అబ్జర్వర్ సెల్ నెంబర్ 8332021903 కు ఫోన్ చేయవచ్చని, నిజామాబాద్ రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ప్రతిరోజూ సాయంత్రం 4.00 నుండి 5 .00 గంటల మధ్యన నేరుగా కలువవచ్చని తెలిపారు.

సాధారణ పరిశీలకులుగా ఉన్న గౌతమ్ సింగ్ ను, సెల్ : 8332021749 ద్వారా సంప్రదించవచ్చని, నిజామాబాద్ రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ప్రతిరోజూ ఉదయం 9.30 నుండి 10.30 గంటల మధ్యన నేరుగా కలువవచ్చని తెలిపారు. అదేవిధంగా బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులైన ఏ.శక్తి ని సెల్: 8332021809 ద్వారా సంప్రదించవచ్చని, ఎస్సారెస్పీ అతిథి గృహంలో ప్రతి రోజు ఉదయం 3.00 నుండి 4.00 గంటల సమయంలో నేరుగా లువవచ్చని సూచించారు. సాధారణ పరిశీలకులు ఎం.సుబ్రా చక్రవర్తిని సెల్: 8332021738 ద్వారా సంప్రదించవచ్చని, ఎస్సారెస్పీ గెస్ట్ హౌస్ లో ప్రతి రోజు ఉదయం 9.00 నుండి 10.00 గంటల మధ్యన నేరుగా కలువవచ్చని సూచించారు. బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు తాన్యాసింగ్ ను సెల్ : 8332021892 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చని, బోధన్ ఇరిగేషన్ గెస్ట్ హౌస్ లో సాయంత్రం 4.00 నుండి 5.00 గంటల మధ్యన నేరుగా కలువవచ్చని, సాధారణ పరిశీలకులు లలిత్ నారాయణ సింగ్ సందు ను సెల్: 8332025758 కు ఫోన్ చేసి ఫిర్యాదులు, సలహాలు, సూచనలు అందించవచ్చని, బోధన్ ఇరిగేషన్ గెస్ట్ హౌస్ లో సాయంత్రం 4.00 నుండి 5.00 గంటల మధ్యన నేరుగా కలువవచ్చని సూచించారు. సెలవు దినాలను మినహాయించి, మిగతా రోజుల్లో పరిశీలకులు ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు జిల్లాలోనే ఉండి ఎన్నికల సంబంధిత అంశాలను పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు.

బీఎస్పీ అభ్యర్థి అమర్‌నాథ్ బాబు నామినేషన్ దాఖలు



నామినేషన్ దాఖలు చేస్తున్న బీఎస్పీ అభ్యర్థి

నవతెలంగాణ-బోధన్

అసెంబ్లీ ఎన్నికల సంధర్బంగ శుక్రవారం చివరి రోజు బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి అమర్ నాథ్ బాబు తన నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులు అస్గర్ 3వ సెట్ నామినేషన్ దాఖలు చేశారు.శివసేన పార్టీ అభ్యర్థి గోపికిషన్ తరపున తన అనుచరులు నామినేషన్ దాఖలు చేశారు. ఆల్ ఇటడియా ఫార్వర్డ్ పార్టీ అభ్యర్థి నాగరాజు 2వ నామినేషన్ దాఖలు చేశారు. అలాగే ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి 2వ సెట్ నామినేషన్ దాఖలు చేశారు.స్వతంత్రఅభ్యర్థిగా రాజేష్ నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజాగౌడ్ నామినేషన్లు స్వీకరించారు.

స్పీకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

- యువజన నాయకులు శ్రీనగర్ రాజు
- యువతయే మాబలగం
- డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి

నవతెలంగాణ-వర్ని

బాన్సువాడ నియోజకవర్గం అభివద్ధి ప్రదాత స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కే ఓటు వేసి మూడో సారి కూడా గెలిపించి రాష్ట్రంలో హ్యాట్రిక్ గెలుపు ఇస్తామని బీఆర్ఎస్ యువజన నాయకులు, యువ సర్పంచ్ శ్రీనగర్ రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని సిసిడి పంక్షన్ హాల్‌లో వర్ని, కోటగిరి, పోతంగల్, చందూర్, మోస్రా మండల యువత ఆత్మీయ సమ్మేళనం ను ఏర్పాటు చేశారు. ఈ సమ్మేళనంకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో యువత, ప్రజలు పోచారం శ్రీనివాస్ రెడ్డి బలగం, బలం అని అన్నారు. యువతకు పలు ఉద్యోగాలకు సంబందించిన శిక్షణ కేంద్రం పోచారం ట్రస్ట్ ద్వారా ఉచితంగా శిక్షణ ఇచ్చామని, శిక్షణ పొంది నేడు పలు ప్రభుత్వం శాఖ లలో ఉద్యోగం పొందారని గుర్తు చేశారు. తమ కుటుంబం ప్రజల కోసం పాటుపడుతుందని అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు నియోజకవర్గ ప్రజలను తప్పు దోవ పట్టించాడని పనికి రాని పథకాల పేర్లు చెప్పే ఓట్ల బిచ్చగాళ్లు అని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలకు 30 ఏండ్ల నుంచి సేవ చేస్తుంది స్పీకర్ పోచారం అని అన్నారు. మధ్యలో ఎక్కడ నుంచో వచ్చి


మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్

ఓట్లు వేయించుకొని గెలిస్తే వారి అనుచరులకు సంక్షేమ అందిస్తారని, ఒడితే కార్యకర్తలకు, ప్రజలకు కనపడకుండా పోతారు. వీరు ప్రజలకు, యువతకు చేసేది ఏమిటనేది ప్రజలు ఆలోచన చేయాలని అన్నారు. పిలిస్తే పలికే శ్రీనివాసుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన గెలిస్తే కుటుంబం మొత్తం సేవ చేస్తున్నామని, ఇది ప్రజలకు యువతకు తెలుసు అని అన్నారు. ఆరు మండలాల యువత తమ ఓటు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికే వేసి గెలిపించు కుంటమాని హామీ ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో పోచారం రవీందర్ రెడ్డి, కో ఆప్షన్ కరీం, మోస్రా కో ఆప్షన్ ఫెరోజ్, మండల యువజన నాయకులు మూడ్ అంబర్ సింగ్, వరప్రసాద్, పత్తి లక్ష్మణ్, నరెడ్ల శ్రీను, జంబీ శ్రీనివాస్ గౌడ్, పలు గ్రామాల యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వరికుప్పకు ఢీకొని కారుబోల్తా

- ఇద్దరికి తీవ్ర గాయాలు
- ధాన్యం ఆరబోతకు కల్లాలు ఏర్పాటు చేయాలని వాహనదారుల డిమాండ్

నవతెలంగాణ-పిట్లం

రోడ్లపై వరి ధాన్యం ఆరబెడుతుండడంతో వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. రైతులు ధాన్యం ఆరబెట్టుకునేందుకు అధికార యంత్రాంగం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

మండలంలోని మద్యల్ చెరువు గ్రామ నివాసి విట్టల్ రెడ్డి సతీ సమేతంగా హైదరాబాదు నుండి స్వగ్రామానికి కారులో వస్తుండగా.. మండల కేంద్రంలోని చత్రపతి శివాజీ చౌరస్తా (రుద్ర టీ పాయింట్) సమీపంలో గురువారం రాత్రి సుమారు 12 గంటల సమయంలో నూతన కారు వరి ధాన్యము కుప్ప పైకి వెళ్లి పల్టీ కొట్టడంతో కారు నుజు నుజ్జయింది. కారులో ప్రయాణిస్తున్న విట్టల్ రెడ్డి దంపతులకు తీవ్ర గాయాలు కావడంతో నిజామాబాద్ జిల్లా ఆస్పత్రికి హుటాహుటిగా తరలించారు.

కాగా 20 రోజుల క్రితం పిట్లం - తిమ్మా నగర్ రోడ్డు పై మార్దండ కు చెందిన గైని హన్మాండ్లు (30) స్నేహితునితో కలిసి ఇరువురు స్వస్థలమునకు బైకుపై ప్రయాణిస్తుండగా కాకి వాగు వద్దగల ఓ డాబా హెూటల్ వద్ద వరి ధాన్యము కుప్పా పైకి బైక్ వెళ్లడంతో బైకు



పల్టికొట్టగా గైని హన్మండ్ల కు తీవ్ర గాయాల అయ్యాయి. ఆయనను హుటా హుటిన గ్రామస్తులు నిజామాబాద్ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో మృతి చెంది నట్లు స్థానికులు తెలిపారు. మృతుడికి చిరుప్రాయంలో కలిగి ఉన్న కుమారుడు, కూతురు తండ్రిని కోల్పోయారు.

మండలంలో పిట్లం-బాన్సువాడ చిన్న కొడప్ గల్ , కరేగావ్ , గోడమే గావ్, తిమ్మానగర్, పిట్లం నేషనల్ హైవే సైతం వరి ధాన్యంతో నిండుకోగా దుమ్ము, దులికి ద్విచక్ర వాహన దారులు కంటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికార యంత్రంగం స్పందించి ధాన్యం ఆరబెట్టుకునేందుకు రైతులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. ఇకనైనా అధికారులు ధాన్యం కుప్పల రోడ్డు ప్రమాదాలను నివారించాలని మండల వాసులు అభిప్రాయ పడుతున్నారు.

ప్రజలు కాదు.. సురేందరే బాగుపడ్డాడు

• కాంగ్రెస్ అభ్యర్థి మదన్‌మోహన్

నవతెలంగాణ-రామారెడ్డి

గత ఎన్నికల్లో అధికార పార్టీపై వ్యతిరేకతతో సురేందర్‌ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజలంతా అంబలి తాగి, అటుకులు బుక్కి డబ్బులు చెందాలుగా ఇచ్చి గెలిపిస్తే.. వారిని మోసం చేసి బిఆర్ఎస్‌లో చేరారని, నమ్మిన ప్రజలను మోసం చేసి, సురేందర్ బాగుపడ్డాడు కానీ, ప్రజలు అభివృద్ధి చెందలేదని ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ రావు అన్నారు. శుక్రవరం మండలంలోని శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, గొల్లపల్లి, రంగంపేట, మోషన్ పూర్, ఉప్పల్వాయి, గిద్ద, గోకుల్ తండాలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మదన్‌మోహన్‌రావు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎక్కడ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు



ప్రచారంలో మాట్లాడుతున్న మదన్‌మోహన్

నిర్మించలేదని, గిద్ద లో బ్రిడ్జి నిర్మిస్తానని సురేందర్ మాట తప్పాడని అన్నారు. అధికారలోకి రాగానే గిద్దలో బ్రిడ్జి, మైసమ్మ దేవాలయం వరకు సిసి రోడ్ నిర్మిస్తానని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తానని, డ్రైనేజీలు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. గిద్ద గ్రామం ఉద్యమకారులకు పుట్టినిల్లు అని కొనియాడారు. కాంగ్రెస్ హయాంలో సీఎం వైయస్సార్ ఇరవై ఒక్క లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలిస్తే, కెసిఆర్ గుంజుకున్నాడని, భూములు లాక్కోవడానికి కామారెడ్డికి కెసిఆర్ కుటుంబం వస్తుందన్నారు. సురేందర్ కమిషన్లు తీసుకుంటూ పెట్రోల్ బంకులు, భూములు కొనుగోలు చేసి ప్రజా సంక్షేమాన్ని మరిచారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు తూర్పు రాజు, అంబాయి ప్రసాద్, ఈ రిషాద్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నామమాత్రంగా మండల సభ



మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-రాజంపేట్

మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ఎంపీపీ లింగాల స్వరూప అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికలు కొనసాగుతుండటంతో నామమాత్రంగానే మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంపీటీసీ సాగర్ మాట్లాడుతూ.. అరగొండ గ్రామంలోని ఉపాధి హామీ ఫీల్డ్ మాన్ ఉపాధి కూలీలకు ఉపాధి కల్పించడం లేదని అందుబాటులో ఉండడం లేదని అతనిపై చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు. అనంతరం ఆరేపల్లి సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ.. ఆరేపల్లి గ్రామంలోని ప్రథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యా వాలంటీర్ల ద్వారా విద్యార్థులకు బోధిస్తున్నారని, త్వరగా ఉపాధ్యాయులను నియమించాలని ఎంఈవో రామస్వామిని కోరారు. అందుకుగాను ఆయన త్వరలోనే ఉపాధ్యాయులను నియమిస్తామని ఆయన తెలిపారు.

అనంతరం బతుకమ్మ చీరలను గ్రామాల్లో పూర్ స్థాయిలో పంపిణీ చేయడం లేదని ఆయన పేర్కొనగా అధికారులు ఎలక్షన్ కోడ్ రావడంతో వాటిని పూర్తిస్థాయిలో పంపిణీ నిలిపివేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాగర్,సుమలత రాజు, బాలరాజ్, పెంటి, సర్పంచులు యాదగిరి, పని గంగా కిషన్, లక్ష్మి ఎంపిడిఓ బాలకిషన్, ఎమ్మార్వో, ఎంపీవో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని కల్వరాల్ గ్రామంలో శుక్రవారం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించారు. ధరణిలో నమోదు చేసిన వివరాల ద్వారా వరి కొనుగోలు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గంగాదర్ రావు, సాయిరాం, బాల్‌రెడ్డి, సురెందర్ రెడ్డి, ధరణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షిండే, కాంతారావు నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-మద్నూర్

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల జుక్కల్ నియోజకవర్గ అభ్యర్థులు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌ల చివరి రోజులో భాగంగా బీఆర్ఎస్ నుంచి హన్మంత్‌షిండే, కాంగ్రెస్ పార్టీ నుంచి లక్ష్మికాంతరావు తమ నామినేషన్‌లను దాఖలు చేశారు. అయితే ఈ కార్యక్రమాలకు ఇరు పార్టీల వారు తమ కార్యకర్తలను వేలాదిగా తీసుకువచ్చారు. నా జనం ఎంత నీ జనం ఎంత అనే రీతిలో పోటాపోటీగా నామినేషన్‌ల పర్వం కొనసాగింది.

కార్యక్రమానికి ఇరుపార్టీల అభ్యర్థులు కార్యకర్తలను వేలాదిగా తరలించడంతో మద్నూర్ మండల కేంద్రంలో జనాల తాకిడితో హోరెత్తింద. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల ఘట్టం శుక్రవారంతో ముగిసింది. మద్నూర్ మండల కేంద్రంలో ఎన్నికల అధికారులు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇరు పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి మను



నామినేషన్ దాఖలు వేస్తున్న హన్మంతుషిండే

చౌదరి ఐఏఎస్ అధికారికి అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హనుమంతు సిందే నామినేషన్ దాఖల కార్యక్రమానికి జహీరాబాద్ ఎంపి బీబీ పాటిల్ క్రిస్టియన్ మైనారిటీ ఎమ్మెల్సీ టి రాజేశ్వర్ మాజీ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా జెడ్పి చైర్మన్ దాఫెదర్ రాజు పిట్లం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి పాల్గొనగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తమ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో ఆ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఏనుగు రవీందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయనకు స్థానిక నాయకులు స్వాగతం పలికారు. మోస్రా మండలం నుండి బాన్సువాడ వరకు భారీ ర్యాలీతో ఏనుగు రవీందర్ రెడ్డికి స్వాగతం పలికారు. బాన్సువాడ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తానని అందరూ కలిసికట్టుగా తనను సహకరించాలని కోరారు.



నామినేషన్ దాఖలు వేస్తున్న రవీందర్‌రెడ్డి

జాజాల సురేందర్ నామినేషన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి/లింగంపేట్

ఎల్లారెడ్డి నియోజకవర్గ భారసా పార్టీ అభ్యర్థి గా ఎమ్మెల్యే జాజల సురేందర్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. తన తల్లి పదాలకు నమస్కరించి ఆశిషులు తీసుకొని నల్లమడుగులోని రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఎల్లారెడ్డికి చేరుకుని ఎటువంటి హంగు ఆర్భాటాలు లేకుండా కార్యకర్తలు, నాయకులతో కలిసి తన కార్యాలయం నుండి పట్టణ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం చేరుకొని రిటర్నింగ్ అధికారి ప్రభాకర్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మీడియా పాయింట్ వద్ద పత్రిక విలేకర్లతో మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి సీఎం కేసీఆర్ అభ్యర్థి గా ప్రకటించారని, గడిచిన ఐదు సంవత్సరాలలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని మరో అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే నెరేళ్ల అంజనేయులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న సురేందర్

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని జగన్నాథ్‌పల్లి తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సుమారు 100 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరినట్టు బీఆర్ఎస్ అభ్యర్థి హన్మంత్ షిండే తెలిపారు. శుక్రవారం వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం పార్టీ లోకి చేరిన నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండీ కాంగ్రెస్ పార్టీలో ఉండి ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆకర్షితులై మా తాండ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీలోకి చేరినట్టు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ లోకి చేరడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి ఎదో ఒక రూపమలో అందిస్తున్న ఘనత కేసీఆర్ కె దక్కిందని ఆయన కొనియాడారు. జుక్కల్ నియోజకవర్గ బిడ్డగా తనకు నాలుగో సారి కారు గుర్తుకు ఓటు వేసి గెలపించాలని కోరారు. తండాను అభివృద్ధి చేసే బాధ్యత తనదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, తండా పెద్దలు గోతి బాబులాల్, సూరత్ రాం, లాగ్జిరం, మొహనెలాల్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన పలువురు

ప్రజా సంక్షేమం పోచారంతోనే సాధ్యం

నవతెలంగాణ-నసూరుల్లాబాద్

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రజలందరికీ చేరేలా కృషి చేస్తున్నారని , బాన్సువాడ నియోజకవర్గం లో అభివృద్ధి సంక్షేమం పథకాలు ప్రజలకు చేరాలంటే స్పీకర్‌కు ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెరిక శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని మిర్జాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు మారుతీ పటేల్, పురం వెంకటరమణ జంగిలి శ్రీనివాస్, రైటర్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని గొడుగు మర్రి తండా గ్రామపంచాయతీ పరిధిలో మెగా వత్ దాఖ్యా నాయక్ అనారోగ్యంతో మృతిచెందగా, బాధిత కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నదని తెలుసుకొని, స్థానిక సర్పంచ్ శ్రవంత పరమేష్ బాధిత కుటుంబానికి శుక్రవారం 50 కేజీల బియ్యం, రూ 5000 ఆర్థిక సహాయాన్ని స్థానిక ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో తండా పెద్దలు, తండావాసులు రాజు నాయక్, పీర్ సింగ్, రామ్ చందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

నామినేషన్‌కు తరలిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని బిఆర్‌యస్ నాయకులు శుక్రవారం ఎల్లారెడ్డి నియోజకవర్గం బిఆర్‌యస్ అభ్యర్థి జాజల సురెందర్ ఎల్లారెడ్డిలో శుక్రవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా సదాశివపగర్ మండలం నుంచి బిఆర్‌యస్ నాయకులు మద్దతుగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాలిపెల్లి మహేందర్ రెడ్డి, నాయకులు సురెందర్, శంకర్ నాయక్, రమేష్, తదితరులు ఉన్నారు.

కూచిపూడి నృత్య ప్రదర్శనలో చిన్నారుల ప్రతిభ

నవతెలంగాణ-దోమకొండ

తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సంగీత నాటక అకాడమీ చైర్మన్ దీపిక రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రాష్ట్ర సంగీత నాటక ప్రదర్శన కార్యక్రమంలో నవ రాస రామ చరితం నాటకంపై దోమకొండ మండల కేంద్రనికి చెందిన 60 మంది చిన్నారులు శుక్రవారం పాల్గొని ప్రతిభ చాటారని దోమకొండ గడి కోట ట్రస్ట్ మేనేజర్ బాబ్జి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడి కోట ట్రస్ట్ చైర్మన్ కామినేని అనిల్ సహకారంతో దోమకొండ గడి కోట లో ఉచితంగా చిన్నారులకు కూచిపూడి నృత్యం నేర్పించి, వారిని రాష్ట్ర స్థాయిలో నృత్య ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు.

పారిశుద్ధ పనులు పరిశీలించిన ఎంపీఓ

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని బస్వాపూర్, మల్లుపల్లి, కంచర్ల, పెద్ద మల్లారెడ్డి, సిద్ధ రామేశ్వర నగర్ గ్రామాల పారిశుద్ధ పనులను ఎంపీఓ ప్రవీణ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మురికి కాలులలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని, మురికి నీరు రోడ్డుపై రాకుండా చూడాలని కార్యదర్శులను ఆదేశించారు. సిద్ధ రామేశ్వర నగర్ గ్రామంలో మురికి నీరు రోడ్డుపైకి రావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, దోమల బెడద లేకుండా ఉండే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే గ్రామ పంచాయతీలోని రికార్డులను, బిల్లులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మీకాంతరావు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలంలోని కోడిచర్ల గ్రామ సర్పంచ్ సంతోష్ పటేల్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చారు. టపాకాయలు కాలుస్తూ ఉత్సాహంగా భారీ ర్యాలీతో మద్నూర్ కు తరలివచ్చారు.



నామినేషన్ దాఖలు వేస్తున్న లక్ష్మీకాంతరావు